జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 11-2-2025 శ్రీకాకుళం సంపుటి: 2 సంచిక: 244 పేజీలు: 4 వెల : రూ.7

# 117 జీవో.. రగడ

**✳ ప్రభుత్వ పాఠశాలలను ధ్వంసం చేస్తున్న పాలకులు, అధికారులు ✳ భారీగా పెరగనున్న డ్రాపౌట్లు ✳ మూడవ తరగతి నుంచి దూరం కానున్న ప్రాథమిక విద్య ✳ కనుమరుగు కానున్న ప్రాథమికోన్నత పాఠశాలలు ✳ మోడల్ ప్రైమరీ స్కూల్స్ పేరుతో దగా ✳ ప్రభుత్వంపై ఉపాధ్యాయ సంఘాలు ధ్వజం**

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 10 (వార్త):** 117 జీవో రద్దు పేరుతో ప్రభుత్వ పాఠశాలలను పాలకులు, అధికారులు ధ్వంసం చేస్తున్నారని పలు ఉపాధ్యాయ సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో డ్రాపౌట్లు పెరిగే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు మూడవ తరగతి నుండి ప్రాథమిక విద్యకు దూరం అయ్యే అవకాశం ఉందని, ప్రాథమికోన్నత పాఠశాలలు కనుమరుగయ్యే పరిస్థితి ఉందని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. భౌగోళిక అడ్డంకులను కూడా పరిగణలోనికి తీసుకోకుండా గంపగుత్తగా పాఠశాలలను విద్యాశాఖ ఎత్తేస్తోందని వాపోతున్నారు. ఉన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులు వెనక్కు పంపుతూ... అక్కడ మిగులు స్కూల్ అసిస్టెంట్లను స్కూల్ అసిస్టెంట్లను మోడల్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంలుగా నియమిస్తారని టాక్ నడుస్తోంది.

మోడల్ ప్రైమరీ స్కూల్స్ పేరుతో విద్యాశాఖ విద్యార్థులను మోసం చేస్తోందని విమర్శిస్తున్నారు. రానున్న విద్యా సంవత్సరం నుండి పంచాయితీ హెడ్ క్వార్టర్ తప్ప మిగిలిన ఆవాస ప్రాంతాల పిల్లలు మూడో తరగతి కోసం రెండు మూడు కిలోమీటర్లు వెళ్లాల్సిందే. ప్రాథమిక ఉన్నత పాఠశాలలను పూర్తిగా ఎత్తివేస్తూ ఉండడం వల్ల ఆరవ తరగతి కోసం ఐదు నుంచి ఆరు కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. ప్రస్తుత ప్రతిపాదనలు అమలు అయితే వచ్చే విద్యా సంవత్సరం నుంచి మండలానికి ఒక్కటి కూడా ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉండకపోవచ్చు. ప్రతి మండలంలోనూ 35 నుంచి 45 శాతం పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారే అవకాశం ఉంది.

## ఫౌండేషన్ స్కూల్స్‌తో నష్టం..

ప్రతి మండలంలోనూ ప్రతి రెండు మూడు పాఠశాలలకు గాను ఒకటి ఫౌండేషన్ స్కూల్ అయ్యే అవకాశం ఉంది. ఒకటి, రెండు తరగతులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినా మూడవ తరగతుల కోసం సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లలేక గ్రామీణ ప్రాంతాలలోని పిల్లలు డ్రాపౌట్స్‌గా మిగులుతారు. ఒక పాఠశాలలో ఒకే ఉపాధ్యాయుడు ఉండడం వల్ల రకరకాల ట్రైనింగ్స్ వల్ల సెలవుల వల్ల మోడల్ ప్రైమరీ స్కూల్లో ఒక ఉపాధ్యాయుడు ఎప్పుడూ డిప్యూటేషన్‌లో ఉండాల్సిందే.

## పంచాయతీ హెడ్ క్వార్టర్‌లో మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రతిపాదన..

గతంలో ప్రాథమిక పాఠశాలలో 80 రోలు ఉన్న దగ్గర ఒక ఐదు క్లాసులకు ఐదుగురు టీచర్లను ఇవ్వడం జరిగింది. కానీ దానికి ఎటువంటి చట్టబద్ధత కూడా ఇవ్వలేదు. ఆ తర్వాత ఒకటి రెండు ఏళ్లలో జరిగిన రేషనలైజేషన్, బదిలీలలో ఆ ఆలోచన నుండి ప్రభుత్వమే విరమించుకొని 1:30 చెప్పిన ముగ్గురు ఉపాధ్యాయులను పరిమితం చేసింది. అప్పుడు ఆయా పాఠశాలల్లో ప్రతి పాఠశాలకు ఇద్దరు చొప్పున సర్ ప్లస్. జగన్ పాలనలో మూడు నాలుగు ఐదు తరగతులను హై స్కూల్స్‌లో విలీనం చేశారు. సబ్జెక్టు టీచర్లు అంటూ ప్రమోషన్లు కూడా ఇచ్చారు. సాధారణంగా హై స్కూల్స్ పెద్ద గ్రామాల్లో ఉంటాయి. అక్కడ ప్రైమరీ స్కూల్స్‌లో పిల్లల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. అలా మూడు నాలుగు ఐదు తరగతులను హై స్కూల్స్‌లో విలీనం చేసి... ప్రాథమిక పాఠశాలలపై జగన్ సర్కార్ మరో రాయి వేసింది. ఇప్పుడు ఒకటి రెండు తరగతులలో మాత్రమే ఉన్న ఆయా పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగిలాయి. సుమారు ప్రతి మండలానికి ప్రతి మూడు నాలుగు పాఠశాలలకు ఒకటి ఫౌండేషన్ స్కూల్ (నూతన ప్రతిపాదనలను బట్టి) కానుంది. శ్రీకాకుళం, ఎచ్చెర్ల, లావేరు, గార, రణస్థలం, ఆముదాలవలస... ఈ ఆరు మండలాల్లో కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఈ విద్యా సంవత్సరంలో ఒకటి రెండు తరగతుల విద్యార్థుల సంఖ్య 30 దాటి లేనట్టు సమాచారం. అంటే సగటున ప్రతి మండలానికి 25 నుంచి 30 పాఠశాలలు ఏకోపాధ్యాయ కానున్నాయి. అంటే మోడల్ ప్రైమరీ స్కూల్లో ఉండే ఐదుగురు టీచర్లలో ఒకరు నిరంతరం డిప్యూటేషన్ లో ఉండాల్సిందే. బేసిక్ ప్రైమరీ స్కూల్స్ లలో 20 దాటితే రెండో పోస్ట్., కానీ ఆయా పాఠశాలలను వీలైతే ఫౌండేషన్ స్కూల్ లేదా మోడల్ ప్రైమరీ స్కూల్ గా మార్చాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం 70 నుంచి 80 శాతం మన పాఠశాలలో 20 నుంచి 35 లోపే రోల్ కలిగి ఉన్నాయి. అందువల్ల బేసిక్ ప్రైమరీ పాఠశాలలు ఒకటి నుంచి ఐదు తరగతులు 20 దాటితేనే రెండో పోస్ట్ ఇవ్వాలి. అందుకు బేసిక్ ప్రైమరీ స్కూల్స్ తగ్గించమని రాష్ట్ర అధికారుల నుండి డీఈవో లకు, డిఇఓ ల నుండి ఎంఈఓ లకు స్ట్రిక్ట్ మౌఖిక ఆదేశాలు వస్తున్నాయి. హై స్కూల్ నుంచి మూడు నాలుగు ఐదు తరగతులు వెనుక్కుతేవడం వలన, హై స్కూల్లలో ప్లస్ టు (ఇంటర్మీడియట్) ఆలోచన విరమించుకోవడం వలన, మిగులుగా ఉన్న సుమారు 7,500 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు కేటాయించడం మానేసి ... వాటిలో ఉన్న ఆరు ఏడు ఎనిమిది తరగతులను సమీపంలో ఉన్న ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తున్నారు. మిగులుగా ఉన్న స్కూల్ అసిస్టెంట్లను 60 రోల్ దాటిన మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ గా నియమించే ఆలోచనలను రాష్ట్ర అధికారులు చేస్తున్నారు. తమ గ్రామాల్లోకి ప్రైవేట్ స్కూల్ బస్సులు వస్తున్నా... మూడు కిలోమీటర్ల దాటి 6, 7, 8 తరగతుల పిల్లలు తమ విద్యాభ్యాసం కోసం వెళ్లాల్సి వస్తుంది. తద్వారా పిల్లలు ప్రైవేట్ కే మొగ్గు చూపే అవకాశం ఉంది. ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం కాకుండా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందని పలు ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నారు. ప్రతి ఆవాస ప్రాంతంలో ఒకటి నుండి ఐదు తరగతుల పాఠశాల కొనసాగించాలని, పంచాయితీ హెడ్ క్వార్టర్ లో రోల్ తో సంబంధం లేకుండా మోడల్ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేసి ఐదు క్లాసులకు ఐదుగురు టీచర్లను ఇవ్వాలని, మోడల్ ప్రైమరీ పాఠశాలలో కనీసం ఐదేళ్లపాటు ఎటువంటి రేషన్లైజేషన్ లేకుండా ఉండాలని, ప్రతి ఆవాస ప్రాంతానికి మూడు కిలోమీటర్ల పరిధిలో ప్రాథమికోన్నత పాఠశాల కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



# మద్యం మత్తులో.. భార్యను నరికేశాడు!



**సోంపేట, ఫిబ్రవరి 10 (వార్త):** మద్యం మత్తులో భార్యను భర్త హత్య చేసిన ఘటన సోంపేట మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జింకిభద్ర బీసీ కాలనీలో నివాసముంటున్న సాహుకారి ఢిల్లీశ్వరరావు సోమవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో మద్యం తాగి ఇంటికి వచ్చాడు. ఈ సందర్భంగా భార్య రత్నాలు (70)తో గొడవపడ్డాడు. ఈ తరుణంలో విచక్షణ కోల్పోయి అక్కడే ఉన్న గొడ్డలితో ఆమెను నరికేశాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఘటన జరిగిన తర్వాత మేడ మీద ఉన్న కుమారుడు దివాకర్ వద్దకు వెళ్లి ఈ విషయాన్ని ఢిల్లీశ్వరరావు చెప్పాడు. కుమారుడి ఫిర్యాదు మేరకు సోంపేట ఎస్ఐ లవరాజు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# ఘనంగా కలమట సాగర్ జన్మదిన వేడుకలు

**కొత్తూరు, ఫిబ్రవరి 10(వార్త):** టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ మూర్తి కుమారుడు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్‌బాబు జన్మదిన వేడుకలు సోమవారం కొత్తూరు మండలం మాతలలోని కలమట క్యాంపు కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి.

ఈ వేడుకలకు పాతపట్నం నియోజకవర్గ పరిధిలో గల ఐదు మండలాల నుంచి కలమట కుటుంబ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సాగర్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# నులిపురుగు నివారణ మాత్రలు తప్పక వేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**కొత్తూరు, ఫిబ్రవరి 10(వార్త):** పిల్లలందరూ నులి పురుగుల నిర్మూలనకు మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. సోమవారం మెట్టురులోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారితో కలిసి విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2-19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులందరూ ఒక అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని, మాత్రల వలన ఏ విధమైన ఇబ్బందులు ఉండవని, ఒకవేళ ఏవైనా ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందు బాటులో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా స్కూల్‌కి రాకపోతే వారికి మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో 4 లక్షల 47 వేల మంది పిల్లలు ఉన్నట్టు, పిల్లలందరూ అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎండలు అధికంగా ఉంటాయని అందరూ తరచూ మంచినీరు తాగాలన్నారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ. కృష్ణమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వి. బాల మురళికృష్ణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ మేరి కాథరిన్, ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వెంకట్, డి.పి.ఎం.ఓ. వాన సురేష్, పి.హెచ్.సి. వైద్యాధికారులు, ప్రోగ్రామ్ మేనేజర్ దోమ అప్పల నాయుడు, జిల్లా ఎవిడెన్స్ సెల్ అబ్జర్వర్ నాగేశ్వర రావు, హెల్త్ ఎడ్యుకేటర్ మోహిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# జిల్లా టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థినుల ప్రతిభ

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 10(వార్త):** రాష్ట్ర బయాలజీ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాకుళంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ఒడియా విభాగంలో ఈదుపురం కండ్ర వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అంజలి బెహరా హరిప్రియ బెహరా, అశ్విని బెహరా టీం రెండవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా సోమవారం హెచ్‌ఎం బి.రామారావు ఆధ్వర్యంలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో బయాలజీ ఉపాధ్యాయులు భాస్కర పాడి ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మందస వైకాపా అధ్యక్షునిగా జానకిరావురెడ్డి



**మందస, ఫిబ్రవరి 10(వార్త):** వైకాపా మందస మండల అధ్యక్షునిగా సీనియర్ నాయకుడు దల్లి జానకిరావురెడ్డి నియమితులయ్యారు. పొత్తంగి గ్రామానికి చెందిన జానకిరావురెడ్డిని కాశీబుగ్గ ప్రగతి భవన్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జానకిరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానన్నారు. మాజీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పైల చిట్టిబాబు, జిల్లా సెక్రటరీ బత్తిన హెమేశ్వరరావు, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, మహిళా ప్రతినిధి బల్ల లీలాకుమారి, మాజీ ఎంపీపీ సవర కామేష్, మాజీ జడ్పీటీసీ అందాల శేషగిరి, మందస సర్పంచుల సంఘం అధ్యక్షుడు సురేష్ పాణిగ్రహీ, వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ బోర్డ్ మెంబెర్ బత్తిన లక్ష్మణ్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొని జానకిరావును అభినందించారు.

# రఘువర్మ గెలుపుతోనే విద్యారంగ సమస్యల పరిష్కారం

**-ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్**

**మందస, ఫిబ్రవరి 10(వార్త):** రాబోయే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పి.రఘువర్మను గెలిపించాలని, ఆయన గెలుపుతోనే విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి.అనిల్ కుమార్ అన్నారు. మందస మండలంలోని కొత్తపల్లి, అంబుగాం, లోహరిబంద, బేతాలపురం, బహడపల్లి, హరిపురం, సొండిపూడి, బియస్ పురం, ఆర్ కె పురం, బుడంబో, కిల్లోయి ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి రఘువర్మ గారికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని అభ్యర్ధించారు. ఆయనకు పలు సంఘాలు మద్దతు ఇస్తున్నాయని, రోజు రోజుకి మద్దతు పెరుగుతోందని అన్నారు. ప్రతినిత్యం విద్యారంగ మరియు ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేసే వ్యక్తి రఘువర్మ అని, అందుకే అతనిని గెలుపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు.

ప్రచార కార్యక్రమంలో ఏపీటీయఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు, మండల అధ్యక్షుడు యస్.కిరణ్ కుమార్, సీనియర్ కార్యకర్త వి.వి. వరప్రసాద్, ఇతర కార్యవర్గ సభ్యులు యస్.ఢిల్లేశ్వర రావు, డి.చంద్రశేఖర్, యస్.ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బంద్‌కు కళావతి మద్దతు



**సీతంపేట, ఫిబ్రవరి 10(వార్త):** సీతంపేటలో వైసీపీ నాయకులతో పాలకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి సోమవారం సమావేశం నిర్వహించారు. ఆదివాసీల చట్టాలపై ఇటీవల స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివాసీలు పిలుపునిచ్చిన బంద్ మద్దతు ప్రకటిస్తున్నట్లు కళావతి తెలిపారు. స్పీకర్ వ్యాఖ్యలను ఖండించని గిరిజన మంత్రి సంధ్యా రాణి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలన్నారు. ఆదివాసీల చట్టాలను కూటమి నాయకులు తూట్లు పొడుస్తున్నారన్నారు.

# గిరిజన విద్యార్థినులకు దుస్తులు, వాటర్‌బాటిల్స్ పంపిణీ



**మందస, ఫిబ్రవరి 10(వార్త):** మందస మండలం చిన్నకోస్తా గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల, హాస్టల్‌లో సిక్కోలు ఉద్దానం సేవా సమితి ఆధ్వర్యంలో 238మంది విద్యార్థినిలకు సివిల్ దుస్తులు, వాటర్ బాటళ్లను అందజేశారు. శ్రీకాకుళం జిల్లాలో పట్టి పీడిస్తున్న కిడ్నీ అనే మహమ్మారి వ్యాధితో చాలామంది చిన్నారులు సరిగ్గా ఎంత నీరు త్రాగాలో అవగాహన లేకుండా చనిపోతున్నారు. స్కూల్ పిల్లలకు కిడ్నీ వ్యాధిపై అవగాహన తెలియజేస్తూ కనీసం రోజుకు మూడు లేదా నాలుగు లీటర్ల నీరు త్రాగాలని ప్రతి ఒక్కరికి వాటర్ బాటిల్స్ ఇవ్వడం జరిగిందని యూఎస్ఎస్ ప్రతినిధులు చెప్పారు. మంచి కార్యక్రమానికి సహకరించిన మన సిక్కోలు ఉద్దానం సేవ సమితి సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, జీవితంలో ఇంత మంచి సేవా కార్యక్రమం ఎప్పుడు చేయలేదని తలగాన తారక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు తారక్, రాజేష్., మహేష్ మాస్టర్, ఢిల్లీ, గోవింద, స్కూల్ హెచ్‌ఎం తిరుపతిరావు, దుర్యోధన, జగదీశ్వరరావు, నమిత కుమారి, జానకి, జుమతి, లక్ష్మీకాంతం, అమ్మారావ్, నిరోషా, యోగిత, శిభారని, బసంతి, రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

# గణిత క్విజ్ పోటీల్లో చిన్నబాడాం విద్యార్థుల ప్రతిభ

**పలాస, ఫిబ్రవరి 10(వార్త):** పలాస మండల స్థాయి గణిత విజ్ఞానం క్విజ్ పోటీల జూనియర్ విభాగంలో చిన్నబాడాం విద్యార్థులు ప్రథమస్థానం సాధించారని ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఉషారాణి తెలిపారు. చిక్కోలు గణిత వేదిక ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. 6,7 తరగతులకు చెందిన విద్యార్థులు పాల్గొనగా ప్రథమస్థానం చిన్నబాడాం హై స్కూలు, ద్వితీయ స్థానం బొడ్డపాడు, తృతీయస్థానం కాశీబుగ్గ హైస్కూలు సాధించాయి. చిన్నబాడాం టీంలో జొన్నకోట సిద్ధార్థ, కోమల్, విశాల్, గగన సింధు ఉన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవిందరాజు, ఎన్.షణ్ముఖరావు, ఎస్.జయలక్ష్మి, బి.షణ్ముఖరావు పాల్గొన్నారు.



# జ్ఞానభారతిలో పరీక్ష పే చర్చ

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 10(వార్త):** ప్రధానమంత్రి పరీక్షాపే చర్చ కార్యక్రమం ఇచ్ఛాపురంలోని జ్ఞాన భారతి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరీక్ష పే చర్చ ప్రత్యక్ష ప్రసారాన్ని పాఠశాలలో తిలకించారు. డిజిటలైజ్ చేయబడిన పదవ తరగతి గదులలో భారీ టీవీ తెరలపై ప్రధానమంత్రి పరీక్షాపై చర్చ కార్యక్రమాన్ని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా గమనించారు. పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా జయించాలి, అపజయం ఎదురైనప్పుడు ఎలా ఎదుర్కోవాలి వంటి వివరాలను ప్రధానమంత్రి వివరిస్తున్నప్పుడు విద్యార్థులు తమ నోటు పుస్తకాలలో రాసుకున్నారు. ఈ కార్యక్రమం తమకు ఎంతో విజ్ఞానాన్ని, పరీక్షల సమయంలో ఎటువంటి భయం లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావడానికి కావలసిన ధైర్యాన్ని అందించిందని విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వహణాధికారి జోహార్ ఖాన్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టి వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బహడపల్లి మాజీ సర్పంచ్ సోమేశ్వరరావు ఆకస్మిక మృతి



**మందస, ఫిబ్రవరి 10(వార్త):** మందస మండలం బహడపల్లి పంచాయితీ సీనియర్ తెలుగుదేశం నాయకుడు మాజీ సర్పంచ్ సార సోమేశ్వరరావు ఆకస్మికంగా మరణించారు. నాటి సర్దార్ గౌతు లచ్చన్న నుంచి నేటి గౌతు శివాజీ, గౌతు శిరీషమ్మ వెంటే ఉంటూ వారి కుటుంబానికి అండదండలు అందిస్తూ తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలందించారు. సోమేశ్వరరావు మృతి చెందారంటే నమ్మలేకపోతున్నామని తెలుగు దేశం పార్టీ మందస మండల నాయకులు పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. మృతునికి భార్య నీలవేణి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఉద్దానంలో టీడీపీ కు మంచి కార్యకర్తగా, నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్నారు.




## రాష్ట్రస్థాయిలో అబాకాస్ పోటీల్లో స్టార్ టోపీ కైవసం

**పలాస, ఫిబ్రవరి 10(వార్త):** అబాకస్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పలాస విద్యార్థిని గీతకు స్టార్ ట్రోఫీ కైవసం చేసుకున్నట్లు శ్రీ సత్య సాయి విద్యావిహార్ ట్రస్ట్ చైర్మన్ మల్ల రామేశ్వరం తెలిపారు. రామకృష్ణపురం శ్రీ సత్యసాయి విద్యావిహార్ విద్యార్థిని గీతా చరిష్మా ఆదివారం విజయవాడ – మనము కళ్యాణమండపములో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో చురుగ్గా పాల్గొని స్టార్ ట్రోఫీ కైవసం చేసుకున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనలో ఉన్న మేధాశక్తిని వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు చక్కగా ఉపయోగపడతాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి, ఉపాధ్యాయులు తెలిపారు.

## నేడు ఆదిత్యుని హుండీల లెక్కింపు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 10(వార్త):** అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి హుండీలను మంగళవారం నాడు లెక్కించినున్నట్టు ఆలయ డిప్యూటీ కమిషనర్ భద్రాజీ తెలిపారు. ఉదయం 8గంటలకు ఆలయము వద్ద హుండీ లెక్కింపు మొదలవుతుందన్నారు.

## వ్యవసాయ శాఖకు నూతన భవనం నిర్మించాలి



**పలాస, ఫిబ్రవరి 10(వార్త):** పలాస వ్యవసాయశాఖ కార్యాలయం నిర్మించి భవనం నిర్మించి అభివృద్ధి చేయాలని రైతు సంఘ నాయకులు తెప్పల అజయ్ కుమార్, తమ్మినాన భాస్కరరావులు పలాస ఆర్డీఓ జి.వెంకటేష్ కు వినతిపత్రం అందిస్తూ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా ఏళ్లుగా పలాస వ్యవసాయశాఖ కార్యాలయం పట్టణ నడిబొడ్డున ఉందని, ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరుకుందన్నారు. భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో ఉందన్నారు. ఆ కార్యాలయంలో అధికారులు విధులు నిర్వహించేందుకు, రైతులు వెళ్లేందుకు భయాందోళన చెందుతున్నారన్నారు. కార్యాలయం చుట్టూ రక్షణ గోడ లేదని ప్రస్తుతం ఉన్న కార్యాలయ స్థలం అన్యాక్రాంతం గురయ్యే పరిస్థితి ఉందని తక్షణమే వ్యవసాయశాఖ కార్యాలయానికి నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. వారితో పాటు రైతు సంఘ నాయకులు కె.బాలాజి, కె.హేమసూధనబీ డి.రామక్రిష్ణ, డి.ప్రసాదరావు, కె.తాతయ్య పాల్గొన్నారు.

## అయ్యన్న తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**పలాస, ఫిబ్రవరి 10(వార్త):** అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గిరిజనులకు చులకనగా చేసి మాట్లాడిన మాటలను తక్షణమే వెనుకకు తీసుకోవాలని గిరిజన సంఘాల జిల్లా జేఏసి అధ్యక్షుడు సవర రాంబాబు డిమాండ్ చేశారు. కాశీబుగ్గలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు వజ్ర ఆయుధమైన 1/70 యాక్ట్ నిర్వీర్యం చేసేందుకు చూస్తున్నారని, అవసరమైతే గిరిజన యాక్టలను పటిష్టం చేయాలే తప్ప గిరిజనులను కించపరిచే విధంగా మాట్లాడం దారుణమన్నారు. ప్రభుత్వం గిరిజనుల అబివృద్ధి కోసం వారితో పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రోత్సాహం అందించాలన్నారు. టూరిజం ప్రాంతాల్లో గిరిజనులతో స్టాల్స్, హెూటల్స్ పెట్టించే ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాటలకు రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు మన్యం జిల్లాలో నేడు, రేపు బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆదివాసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్ర రాజు, ఎం జగ్గారావు, వి భాగ్యరావు తదితరులు పాల్గొన్నారు.



# పలాసను సుందరంగా తీర్చిదిద్దాలి





**పలాస, ఫిబ్రవరి 10(వార్త):**పలాస మున్సిపాలిటీను సుందరంగా తీర్చిదిద్దెందుకు కృషి చేయాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. ఆదివారం గౌరవ మున్సిపల్ కమిషనర్ కాశీబుగ్గ 16 వ వార్డు శ్రీనివాస నగర్లో రోడ్డు స్వీపింగ్ పనులను పర్యవేక్షిస్తూ, కాశిబుగ్గ పాత జాతీయ రహదారి 5 రోడ్డులో పారిశుధ్య పనులను బాబ్ కార్డ్ ద్వారా పరిశుభ్రంగా చేయించారు. కాశీబుగ్గ పాత బస్టాండ్ రోడ్లో గల "అన్నా క్యాంటీన్" డైలీ పర్యవేక్షణలో భాగంగా బ్రేక్ఫాస్ట్ టైమును తనిఖీ చేయడం, పదార్థాలు తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం పురపాలక సంఘంలో గల అన్ని సచివాలయంల కార్యదర్శులతోనూ ప్రభుత్వం వారు నిర్దేశించిన సర్వేల, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్లపై కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం లేకుండా పనిచేయాలని, ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలని చెప్పారు. ట్రేడ్ లైసెన్స్ వసూలు ద్వారా మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శులు ఉదయ్ పాత్ర, రాజారావు, వినోధిని తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌డబ్ల్యూజే డైరీ ఆవిష్కరించిన కేంద్ర మంత్రి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 10(వార్త):** కేంద్ర మంత్రి కార్యాలయంలో విమానియాన శాఖామాత్యులు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) నూతన డైరీని ఆవిష్కరించారు. 1950 సం,,లో నెహ్రూ గారి ఆధ్వర్యంలో ఈ యూనియన్ ను స్థాపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ పత్రిక సంపాదకులు నెహ్రూ గారు స్థాపించిన యూనియన్ ఇదే ప్రథమమని.. తరువాత అన్ని పుట్టుక వచ్చిన యూనియన్లని తెలియజేశారు. చరిత్ర కలిగిన యూనియన్ ఈరోజుకి కూడా కొనసాగడం చాలా ఆనందంగా ఉందని, ఈ యూనియన్‌లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టులు సభ్యులు కావడం జిల్లాకు గర్వకారణమని తెలియజేశారు. కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి డా.డోల అప్పన్న, జాతీయ వర్కింగ్ కమిటీ మెంబర్ డా.తిత్తి ప్రవీణ్ కుమార్, ఐఎఫ్డబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు బెహరా షణ్ముఖ, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఆర్వి పట్నాయక్, నారా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి డోల శంకర్‌రావు, సీనియర్ పాత్రికేయులు గుండబాల మోహన్, కెమెరామెన్ ధనుంజయ్, జనప్రియ మహిళా ఎడిటర్ పుష్ప, జామి శ్రీను, ఉట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధన, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు



**-ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ సతీష్**

**మందస, ఫిబ్రవరి 10(వార్త):** మందస మండలంలోని కుంటికోటలోని కె.నారాయణ హై స్కూల్‌లో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ మాకేన సతీష్ విద్యార్థుల కోసం ప్రేరణాత్మక కార్యక్రమాన్ని నిర్వహించారు. 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సతీష్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ విద్యార్థులకు లక్ష్యసాధన, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, మరియు జీవితంలో విజయాన్ని సాధించడానికి అనుసరించాల్సిన మార్గాలు గురించి స్పష్టమైన దిశానిర్దేశం అందించారు. విజయం అనేది ఒక్కసారిగా వచ్చినంత మాత్రాన సంబరం కాదు, దీని కోసం కష్టపడాలి, నేర్చుకోవాలి, నమ్మకంతో ముందుకు సాగాలన్నారు. ప్రపంచంలో గొప్ప విజయాలు సాధించిన వ్యక్తుల జీవన ఉదాహరణలు, వారి ఆలోచనా ధోరణులు, కష్టాలను అధిగమించి విజయం సాధించిన మార్గాలను వివరించారు. సంఘర్షణల నుంచి విజయానికి మార్గం ఎలా ఉంటుంది, విద్యార్థిగా మనం ఏ విధంగా మానసికంగా బలంగా ఉండాలి, సమయం పరిపాలన ఎంత ముఖ్యమైనది, దైనందిన అలవాట్లు, విజయం మధ్య సంబంధం ఏమిటి, ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలను ఆయన వివరంగా తెలియజేశారు. విద్యార్థులు ఎంతగానో ఆసక్తిగా ఈ విషయాలను గ్రహించారు. ప్రేరణాత్మక కార్యక్రమంలో విద్యార్థులు ప్రశ్నోత్తర కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కష్టాలను ఎలా ఎదుర్కోవాలి.. పరీక్షల భయం లేకుండా గెలవడం ఎలా.. క్లాస్ టాపర్ అవ్వాలంటే ఎలాంటి ప్రణాళికలు ఉండాలి.. ఇలాంటి అనేక ప్రశ్నలకు సతీష్ గారు సమగ్రంగా సమాధానం ఇచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యం డాక్టర్ మాకేన సతీష్ ప్రత్యేకంగా సన్మానం చేసి, కృతజ్ఞతలు తెలిపింది. పాఠశాల ప్రిన్సిపాల్ గుంట రోహిణి మాట్లాడుతూ, "విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, లక్ష్యసాధనకు ఇలాంటి ప్రేరణాత్మక కార్యక్రమాలు ఎంతో ఉపయోపడతాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి గొప్ప మార్గదర్శక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం మా కర్తవ్యం" అని తెలిపారు. కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలను మరింత స్పష్టంగా తెలుసుకున్నామని, ఇప్పుడు తమ కెరీర్ గురించి మరింత స్పష్టత వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మాకు ముందుకు సాగేందుకు గొప్ప ఉత్సాహం లభించిందని విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమం విద్యార్థుల్లో స్వీయ నమ్మకం, కృషి, మరియు విజయానికి అంకితభావం పెంపొందించేలా సాగింది. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి ప్రేరణాత్మక కార్యక్రమాలను నిర్వహించేందుకు కె.నారాయణ హై స్కూల్ సిద్ధంగా ఉందని యాజమాన్యం కరస్పాండెంట్ గుంట రోహిణి, డైరక్టర్లు బుద్ధ సూర్య, అరవింద్ నారాయణన్ చెప్పారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

మంగళవారం 11 ఫిబ్రవరి 2025



**శ్రీకాకుళం**

తెలుగుదేశం పార్టీ నేత , ప్రముఖ యువ పారిశ్రామికవేత్త, 'అంధవరపు సంతోష్ బాబు జన్మదిన శుభ సందర్భంగా ఆయనకు శ్రీకాకుళం నగర కార్పొరేషన్ 44వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి కవ్వాడి సుశీల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంతోష్ భవిష్యత్‌లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. రానున్న ఎన్నికల్లో ఆయన ఆధ్వర్యంలో విజయదుందుంభి మోగిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

-శ్రీకాకుళం,



## వికలాంగులకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

**-శ్రీకాకుళం ఒకటవ అదనపు జిల్లా జడ్జి పి.భాస్కరరావు**




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 10(వార్త):** వికలాంగులను గుర్తించి వారికి సకలాంగుల తరహాలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నాయని శ్రీకాకుళం ఒకటవ అదనపు జిల్లా జడ్జి పి.భాస్కరరావు అన్నారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి వికలాంగుల పిల్లలు గుర్తించే ప్రక్రియ ను ప్రారంభించారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసి నాయుడు సారధ్యంలో అంగవైకల్యము గల పిల్లలను గుర్తించడంలో భాగంగా ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి సర్వేను నిర్వహించనున్నామని చెప్పారు. మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి విభిన్న ప్రతిభా వంతుల గుర్తింపు చేస్తామన్నారు. వివిధ శాఖల సహకారాన్ని తీసుకొని ఈ బృహత్తర కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లా అధికారులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, పానెల్ లాయర్స్, పారా లీగల్ వాలంటీర్స్, అంగన్వాడీలు, ఏఎన్ఎంలు, తగు సిబ్బంది అధికారుల సమక్షంలో సర్వేను నిర్వహించబడుతుందని తెలిపారు. అంగవైకల్యము గల పిల్లలకు వారికి అవసరమగు వైద్య పరికరాలు అందించడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడవ అదనపు జిల్లా జడ్జి సిహెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి యస్ యం ఫణి కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ యుగంధర్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్, పానెల్ లాయర్స్, పారా లీగల్ వాలంటీర్స్, జి ఇందిరా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మిస్టర్ ఆంధ్రా బాడీబిల్డింగ్ పోటీలు





**శ్రీకాకుళం, ఫిబ్రవరి 10(వార్త):** శ్రీకాకుళంలోని పీఎస్ఎన్ఎం స్కూల్ ఆవరణలో ఆదివారం రాత్రి నిర్వహించిన మిస్టర్ ఆంధ్రా బాడీబిల్డింగ్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. ముఖ్య అతిథిగా ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ గొండు గంగాధర్ పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన బాడీబిల్డర్లు ప్రదర్శనలు ఇచ్చారు. విశాఖ పోలీసు ఉద్యోగిగా ఉంటూ ఎన్నో సినిమాల్లో నటుడిగా నటించిన షేక్ శ్రీను ప్రదర్శన పలువుర్ని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా బాక్సింగ్ శిక్ష కులు, రాష్ట్ర, జాతీయస్థాయిలో ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దిన మాణిక్యం ఉమామహేశ్వరరావును ఘనంగా సన్మానించారు. సుమారు 210 మంది బాడీ బిల్డర్లు పాల్గొన్నారు. ఛాంపియన్ ఆఫ్ ది ఛాంపియన్‌గా చిత్తూరు శివాజీ నిలిచారు. ఆయనకు బహుమతిగా లక్ష ఇరవై ఐదు వేలు అందజేశారు. జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.ప్రసాద్, కార్యదర్శి వి.విజయ్ కుమార్, నేషనల్ రిఫరీ బి.సూరిబాబు, కె.గౌరీశంకర్ పర్యవేక్షణలో పోటీలు నిర్వహించగా, న్యాయనిర్ణేతలుగా గురునాథరావు, టి.రాము, ఆర్ వి ఎల్ రత్నాకర్ రావు, ఎన్ని నాగేశ్వరావు, జి విష్ణుమూర్తి, డి.కనకరాజు, బి.పీర్ రెడ్డి, బి.మరిరెడ్డి, గుండెష్ రాము, అమ్ములు, జి.శ్రీను, కె.కిరణ్, కె.సోమినాయుడు పాల్గొన్నారు.




## ముగిసిన పరిషత్ నాటిక పోటీలు

**-చివరిరోజు ఆకట్టుకున్న ప్రదర్శనలు**

**కవిటి, ఫిబ్రవరి 10(వార్త):** బొరివంకలో కళింగ సీమ కళాపీఠం ఆధ్వర్యంలో బల్లెడ అనసూయమ్మ స్మారక ఆహ్వానిత ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు సోమవారం ప్రదర్శనలతో ముగిసాయి. చివర రోజు ప్రదర్శించిన నాటికలు ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలో భాగంగా మొదటగా ప్రదర్శించిన అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి ' ఇంద్రప్రస్తం ' నాటిక ఆధ్యాంతం ఆకట్టుకుంది. ప్రేమ అనేది సృష్టిలో గొప్పదే... కానీ... ఆ ప్రేమలు హర్షించే విధంగా కన్పించాలే తప్ప అనాలోచితంగా వెర్రిగా పరుగెడితే జీవితం,విలువలు నాశనం అయిపోతాయి అనేది ఈ నాటిక సారాంశం. ఈనాటికను స్మిత రచించగా రవీంద్ర రడ్డి దర్శకత్వం వహించారు. రెండవ ప్రదర్శనగా సౌజన్య కళా స్రవంతి ఉత్తరాంధ్ర వారి ' దేవరాగం ' నాటికను ప్రదర్శించారు.రక్త సంబంధాలు, పేగు బందాలు, అనుబంధాలు అనే మానవ సంబంధాలు.. మనిషి సహజ లక్షణాలు వీటన్నింటిని మించిన బంధం



మనిషి నుండి మరో మనిషికి జన్మనిచ్చిన కణబంధం.. ఇది చాలా బలమైనది. ఇది తల్లిదండ్రులకి వారి సంతానానికి మాత్రమే పరిమితం. పరస్పరాదీనం. ఈ బంధం విచ్ఛిన్నమైతే తల్లిదండ్రులకి వృద్ధాప్యం శాపం అవుతుంది. విడవకుండా కంటికి రెప్పలా కనిపెట్టుకుని ఉండే ఆ వృద్ధాప్యమే ఆ తల్లిదండ్రులకి మధురమైన మలిదశలోని బాల్యం అవుతుంది. అని చెప్పడమే ఈ "దేవరాగం" నాటిక సారాంశం.మూల కథ సలీం అందించగా నాటకీకరణ మరియు దర్శకత్వాన్ని కేకేఎల్ స్వామి వహించారు. అనంతరం మూడవ నాటిక ప్రత్యేక ప్రదర్శనగా ప్రదర్శించిన కింతల వారి సౌజన్యంతో శర్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం, బొరివంక వారి 50వ ప్రదర్శనగా ' కొత్త పరిమళం ' అనే నాటికను ప్రదర్శించారు ఈ నాటికకు మూల కథ కె.శ్రీనివాసరావు అందించగా నాటకీకరణను కేకేఎల్ స్వామి,దర్శకత్వాన్ని బిఎంఎస్ పట్నాయక్ నిర్వహించారు.ఈ నాటికలకు న్యాయ నిర్ణేతలుగా మనాపురం సత్యన్నారాయణ, కోరుకొండ బ్రహ్మానందం, కేవి.మంగరావు,లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పలువులను కళింగ సీమ కళాపేట ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.



## చక్కని ప్రణాళిక రూపొందించుకోవాలి

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 10(వార్త):** కాలాన్ని సద్వినియోగం చేసుకొని. చక్కని ప్రణాళికా బద్ధంగా విద్యను అభ్యసిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన విలువైన సూచన ప్రతీ ఒక్కరూ పాటించి.. ఉత్తమ పౌరులుగా తయారు కావాలని శ్రీకాకుళం జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ సదాశివుని తిరుమల చైతన్య అన్నారు. సోమవారం శ్రీకాకుళం నగరంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాటశాల లో ఏర్పాటు చేసిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. స్వాతంత్ర అనంతరం ఎందరో మహానుభావులు దేశాన్ని పాలించినా అన్ని వర్గాల ప్రజలు ఆదరాభిమానాలు చూరగొన్న ఏకైక ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని చెప్పక తప్పదు అన్నారు.దేశ భవితకు బాటలు వేసే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విద్యార్ధులను ఉద్దేశించి ఇచ్చిన సందేశం.. ఎంతో స్ఫూర్తి నింపుతుంది అని కొనియాడారు. శ్రీకాకుళం జిల్లాలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకూ చదువుతున్న ఒక లక్షా యాభై వేల మంది విద్యార్థులు ఈ బృహత్తర కార్యక్రమాన్ని తిలకించే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని చెప్పారు.దేశంలో విద్యాభివృద్ధికి తీసుకుంటున్న.. తీసుకోబోతున్న చర్యలు ప్రధాన మంత్రి వివరించారు. ముఖ్యంగా పరీక్షల ముందు విద్యార్థుల్లో ఆత్మస్థయిర్యం నింపడం. మరియు వారిలో వున్న భయాన్ని పోగొట్టేందుకు పరీక్షా పే చర్చ ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న 30 మండలాల్లో పరీక్షాపే చర్చ లైవ్ ప్రోగ్రాం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.

## ఆ చిన్నారి సజీవం



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 10(వార్త):** కాపు గోదయవలస గ్రామానికి చెందిన పదేళ్ల బాలుడు తాను చనిపోతూ పదుగురుకి సాయపడిన సంఘటన ఇది. కాపుగోదాయ వలస గ్రామానికి చెందిన వాతాడ చిరంజీవి రోజా రెండో కుమారుడైన యువంత్ బ్రెయిన్ డెడ్‌తో చనిపోయాడు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లి దండ్రులు తన కొడుకు చని పోయినా.. పదుగురికి సాయపడాలని ముందు చూపుతో అవయవ దానం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు కళ్ళు, గుండె, లివర్ తో పాటు అన్ని అవయవాలు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో దానం చేసి శభాష్ అనిపించుకున్నారు. అవయవ దాత వాతాడ యువంత్‌కు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. చుట్టుపక్కల గ్రామస్తులతో పాటు తోటి విద్యార్థులు భారీగా ర్యాలీ నిర్వహించి స్వగ్రామానికి మృతదేహాన్ని తరలించారు. యువంత్ అమర్ రహే అంటూ ఫ్లెక్సీలు పట్టుకొని ఊరేగింపుగా వెళ్లారు. మృతుడు తండ్రి చిరంజీవి దహన సంస్కారాలు చేశారు. మరోపక్క తల్లి రోజా, బంధువుల రోదనులతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు

**వంగర, ఫిబ్రవరి 10(వార్త):** డీ వార్మింగ్ డే సందర్భంగా సోమవారం నాడు మండలంలో నులిపురుగులనివారణ మాత్రలను అంగన్వాడీ సెంటర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కాలేజీల్లో పిల్లలు,విద్యార్థులుచే ఆల్ బెండోజోల్ మాత్రలను వంగర హెల్త్ సిబ్బంది మింగించారు. 1నుంచి 5 ఏళ్ల అంగన్వాడీ పిల్ల లున్న 69 అంగన్వాడీ సెంటర్లు,జిల్లాలో గల 27 మండలాల్లో నున్నటువంటి 24099 అంగన్వాడీ సెంటర్లలో మొత్తం 81529మంది పిల్లలున్నారు.వీరందరికీ నులి పురుగులనివారణ మాత్రలను మింగించినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. 1 నుండి 2 సంవ్వ త్సరాల చిన్నారులకు "అర మాత్ర" గుండగా చేసి వేయించడం జరిగిందని, 2 నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు "ఒక మాత్ర" బాగా నమిలి మింగించడం చేసినట్లు వంగరడాక్టర్ సిరికి జ్యోతి వివరించారు. ఈ రోజు వివిధకారణాలు వల్లఅల్బెండో జోల్ మాత్రలు వేసుకొని వారికిఈ నెల17 న మాప్ అప్ కార్యక్రమంజరుగుతుందనీ ఆమెతెలిపారు..మాత్రలు వేసుకొని వారి వివరాలుసేకరించనున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి,ఎంపిడిఓత్రినాథరావు, వంగర హై స్కూల్ హెచ్ ఎం రమణమ్మ , ఈఓ పీఆర్డి కే.రామారావు తదితర మండల అధికారులు,హెల్త్ సిబ్బంది ఏ ఎన్ ఎంలు,హెల్త్ అసిస్టెంట్లు,ఆశాలు పాల్గొని,హెల్త్ సిబ్బంది వీరంద రిచే నాలు నివారణ ట్యాబ్ లెట్లు వేయించారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546